

మన ఇంటి బతుకమ్మకి స్వాగతం - సుస్వాగతం
మెదక్ పట్టణంలో జరిగే మన ఇంటి బతుకమ్మ
సంబరాలకు విచ్చేయుచున్న ఆడపడుచులకు,
అతిరధ మహారధులందరికి ఆత్మీయ
స్వాగతం - సుస్వాగతం
మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో
తేది: 07 అక్టోబర్ 2024 సోమవారం రోజున సా॥ 4.00 గం.లకు
ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం - మెదక్
ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డా॥ మైనంపల్లి రోహిత్ రావు - శివాని
శాసన సభ్యులు - మెదక్
MSSO CHAIRMAN
మైనంపల్లి హన్మంత రావు - వాణి
మాజీ శాసన సభ్యులు - మెదక్

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.05,12.35,1.00,1.40,3.30,4.10,7.05,7.25,7.45,10.40,11.00,11.20 4DX: 9.50,7.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.35,12.15,3.50,7.25,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.30,10.20,1.05,4.25,4.45,7.10,7.25,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,10.15,12.45,1.20,4.10,4.55,7.10,7.35,10.45,11.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.25,12.40,1.00,4.15,7.05,10.40,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.35,1.10,2.25,3.25,4.30,7.00,7.25,11.00 4DX: 9.40,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50,4.20,7.45,10.35,11.20
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,11.00
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,11.55,2.50,3.30,6.25,7.05,10.00,10.40
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.55,11.45,2.20,3.20,5.55,6.55,9.30,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,1.15,4.10,7.35,11.00,11.20
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,9.30,12.55,4.20,7.45,10.35,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.45,4.10,7.35,11.00
సుధా - శాలిబండ 9.50,1.05,4.30,7.55,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,10.00,12.45,1.15,4.50,7.35,7.55,11.00,11.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.45,12.30,3.45,7.10,7.25,10.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.05,1.25,4.30,7.00,7.30,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.25,4.30,7.30,10.45
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,12.30,2.30,6.00,9.30,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.20,12.45,4.10,7.35,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.30,12.15,3.30,6.45,10.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,12.00,3.30,6.45,10.00
సైబ్రామాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.30,7.00,10.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,4.00,7.25,9.20,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.15,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30,6.00,7.00,8.00,9.30,10.30,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 8.00,10.10,10.15,12.30,1.35,4.10,4.25,7.10,7.30,7.45,10.35,10.55,11.15

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30
తాట్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ సప్తగిరి 70 - ఖైరతాబాద్ 3.00pm
సాయిరాజా - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.20pm
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,6.10
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 3.20,10.30
సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సుధా - శాలిబండ 9.45,1.00,4.25,7.50,11.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.30pm

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్‌2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC మూర్తి క.మం. - మహబూబాబాద్
SVC దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట

శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయకల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ టాకీస్ - నందిపేట
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
SVC వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వనయాంబ - ముక్తిపాడ్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్


ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జన్నారం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
SVC తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
మిరజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి పరమేశ్వర - సింధనూర్
శివే 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ్
విజయ్ ఎ/సి - మస్కి
మారుతి ఎ/సి - కుష్టగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే)
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
తారకరామ ఎ/సి - కాచిగూడ
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
సైబ్రామాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్
తాట్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
సంపూర్ణ 70 - వనస్థలిపురం
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
శ్రీసాయిపూజా 70 - సూరారం
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

GLOBAL CINEMAS RELEASE

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లిఖార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్‌2 నోమ - మల్లాపూర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
సైబ్రామాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
సైబ్రామాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | NOX జిఎస్ఎమ్ - మదీనగూడ

ఎస్‌2 - వరంగల్ | వేణుమాల్ - నిజామాబాద్ | రుడీచ ఎ/సి - కారెపల్లి | వెంకటరామ - తల్లాడ | వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ | GHR కాంప్లెక్స్ - కోదాడ | లక్ష్మీశ్రీనివాస - మధిర | శ్రీరామ ఎ/సి - వనపర్తి | తిరుమల ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస - కరీంనగర్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | లక్ష్మి ఎ/సి - దోర్నకల్ | భువనేశ్వరి ఎ/సి - ఐజా | రామకృష్ణ 70
గీతా - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | శివం ఎ/సి - సారపాక | శ్రీనివాస - నర్సాపూర్ | - నాగర్‌కర్నూల్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 2వ వారం

BLOCKBUSTER HIT




దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00
సెన్సేషన్ సప్తగిరి 70 - ఖైరతాబాద్ 3.00pm
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 2.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,4.25,10.45
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 9.50,1.00,4.20,7.45,10.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.15,7.50,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.20pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 4.30,11.05
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.10,11.10
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.00,11.10
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.35pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 7.50pm
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 7.30pm
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 7.15pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,7.30
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.30
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.00,7.25
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.10,11.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.50,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.25,11.15
సుధా - శాలిబండ 10.20pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.05,11.20
సత్యం - అమీర్‌పేట్ 10.05,1.05,7.35,10.45
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.20,4.25,7.40,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25,4.30,7.35,10.40
సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.40,4.35,7.45,10.55
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.25
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40,7.30,10.45
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.20,4.25,7.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 4.00pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.00pm
సినీటౌన్ - మియాపూర్ 4.30pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.00pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,7.15
మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.30,10.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,1.30,8.00,10.55
సైబ్రామాల్ - సనత్‌నగర్ 1.00,7.00
టివోలి - సికింద్రాబాద్ 1.50,7.45
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.45
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
షా షహెన్‌షా - చింతల్ 2.45pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.45,6.15,9.40
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.10,12.40,4.10,7.45,11.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.20,10.45

GLOBAL CINEMAS RELEASE



సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు: డీఐఈవో

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 6: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలకు విజయదశమిని పురస్కరించుకొని ఈ నెల 13వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరాం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలవుల్లో తరగతులు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 14వ తేదీ నుంచి కళాశాలలు తిరిగి ప్రారంభమవుతాయని, ఈ విషయాన్ని అన్ని కళాశాలల యాజమాన్యాలు పాటించాలని ఆయన సూచించారు.

మెరుగైన వైద్యమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

మంత్రి దామోదర్ రాజనర్సింహ

మునిపల్లి, అక్టోబరు 6: ప్రజలకు మెరుగైన వైద్యమందించడమే ప్రభుత్వ ధ్యేయమని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. మండల పరిధిలోని కంకోల్‌లో పీహెచ్‌సీ నిర్మాణానికి స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంకోల్ పరిసర గ్రామాల ప్రజలు వైద్యం కోసం మండల కేంద్రమైన మునిపల్లికి వెళ్లాల్సిరావడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల విన్నపం మేరకు కంకోల్‌లో పీహెచ్‌సీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఇక్కడ ఆస్పత్రి నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతాయని పేర్కొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మంత్రి దామోదర్ పేర్కొన్నారు. బుదేరా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌రావు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని మంత్రి ఆయన ఇంటికివెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అన్నివిధాలుగా సాయం చేస్తానని హామీ ఇచ్చారు.



ఆస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి దామోదర్

అనంతరం బుదేరా చౌరస్తా ప్రజలు మంత్రిని కలిసి కొత్త రేషన్ దుకాణం మంజూరు చేయించాలని వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం బుదేరాలో ఉన్న రేషన్ దుకాణం నుంచి సరుకులు తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని మొరపెట్టుకున్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొత్త రేషన్ దుకాణ ఏర్పాటుకు కృషి చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశంగౌడ్, మాజీ ఎంపీటీసీ పాండు, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహీం, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మెదక్‌లో మన ఇంటి బతుకమ్మ

- 10వేల మంది మహిళలతో మహా బతుకమ్మ ఉత్సవం
- హాజరుకానున్న మంత్రులు సీతక్క కొండాసురేఖ, దామోదర్ రాజనర్సింహ
- మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

మెదక్, అక్టోబరు 6: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించేందుకు మైనంపల్లి సోషల్ సర్వీస్ భారీ ఏర్పాట్లు చేసింది. జిల్లా చరిత్రలోనే కనీవినీ ఎరగని రీతిలో మహా బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నట్లు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఆరెళ్ల శారద హాజరవుతారని పేర్కొన్నారు.

ప్రత్యేకాకర్షణగా ప్రముఖ గాయని మంగ్లీ

సోమవారం సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే బతుకమ్మ సంబరాల్లో ప్రముఖ గాయని మంగ్లి ఉత్సవాల్లో ప్రత్యేకాకర్షణగా నిలువనున్నారు. తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలలో మహిళలతో కలిసి వేడుకల్లో పాలుపంచుకోనున్నారు.



ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

ఈ ఉత్సవానికి సుమారు 10 వేల మంది మహిళలు హాజరయ్యేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మెదక్ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించారు. వేడుకలకు విచ్చేయనున్న మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఆయనవెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, న్యాయవాది జీవన్‌రావు, నాయకులు బొజ్జపవన్, ఉప్పల రాజేష్, ఆంజనేయులు గౌడ్, గూడూరి కృష్ణ, కౌన్సిలర్ లింగం, ఒమర్, సమియొద్దీన్, సుప్రభాతరావు, మహిపాల్, నర్సింహ తదితరులు ఉన్నారు.





విద్యార్థులకు మెడల్స్ అందజేస్తున్న కల్నల్ రమేశ్ శ్రేయాల్

ఎన్‌సీసీతో విద్యార్థులకు క్రమశిక్షణ

- లెఫ్టినెంట్ కల్నల్ రమేశ్ శ్రేయాల్
- ఉమ్మడి జిల్లా నుంచి 640 మంది క్యాడెట్లకు శిక్షణ

గజ్వేల్, అక్టోబరు 6 : ఎన్‌సీసీతో విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని ఎన్‌సీసీ క్యాంపు కమాండర్ లెఫ్టినెంట్ కల్నల్ రమేశ్ శ్రేయాల్ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ 33 తెలంగాణ బెటాలియన్ సంగారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్‌సీసీ వార్షిక ట్రైనింగ్ కంబైండ్ క్యాంపు ఆదివారం ముగిసింది. ఈ క్యాంపులో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన 640 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు. క్యాడెట్‌లకు కవాతు, ఫైరింగ్, మ్యాప్ రీడింగ్, సైనిక సంబంధ అంశాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు ట్రాఫిక్ రూల్స్, సైబర్‌క్రైమ్స్‌పై అవగాహన, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ గణపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్నల్ రమేశ్ శ్రేయాల్ మాట్లాడుతూ ఎన్‌సీసీతో విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు జాతీయ భావం పెంపొందుతుందన్నారు. అనంతరం విద్యార్థులు క్రీడలు, సాహిత్య కార్యక్రమాల్లో గెలపొందిన క్యాడెట్లకు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడం ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పీఎంఎస్ రావు, సెబేదార్ మేజర్ రామ్‌హరి, ఎన్‌వో లెఫ్టినెంట్ మహేందర్ రెడ్డి, వెంకటేశం, సత్య, ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్ల నియామకం

సంగారెడ్డి చైర్మన్‌గా అంజయ్య

మెదక్‌కు సుహాసినీరెడ్డి



సుహాసినీరెడ్డి



జి.అంజయ్య

నర్సాపూర్/రాయికోడ్, అక్టోబరు 6: సంగారెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థలకు నూతన చైర్మన్లను ప్రభుత్వం నియమించింది. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా కౌడిపల్లికి చెందిన చిలుముల సుహాసినీరెడ్డిని, సంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా జి.అంజయ్యను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేసింది. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా నియమించబడిన సుహాసినీరెడ్డి రాజకీయ కుటుంబం నుంచి వచ్చారు. ఆమె భర్త దివంగత కిషన్‌రెడ్డి నియోజకవర్గ స్థాయిలో కీలక నేతగా ఉన్నారు. ఆయనకు వెన్నుదన్నుగా మొదటి నుంచి రాజకీయాల్లో సుహాసిని చురుకుగా ఉన్నారు. సీపీఐ తరఫున 1994-1999 వరకు నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట ఎంపీటీసీగా పనిచేశారు. 1999లో హత్నూర జడ్పీటీసీగా పోటీచేసి ఓటమి చెందారు. 2001లో దంపతులు బీఆర్ఎస్‌లో చేరి నర్సాపూర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మదన్‌రెడ్డికి కాకుండా సునీతారెడ్డికి టిక్కెట్టు ఇవ్వడాన్ని నిరసిస్తూ కుమారుడు, మాజీ జడ్పీటీసీ శేషసాయిరెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరి, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పార్టీ కోసం కృషి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీనియర్ నాయకుడికి గుర్తింపు

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి.అంజయ్యను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన కాంగ్రెస్ నుంచి ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పలు పదవులు నిర్వహించారు. మంత్రి దామోదర్‌రాజనర్సింహకు ముఖ్య అనుచరుడిగా ఆయనకు పేరున్నది. తనకు పదవి ఇవ్వడంపై ఆయన మంత్రులు దామోదర్, కొండా సురేఖ, ఎంపీ సురేష్‌షెట్కార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌దే

పటాన్‌చెరు రూరల్, అక్టోబరు 6: వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నేత నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం ఇస్నాపూర్ ఎక్స్ రోడ్డులో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఓబన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన మన రేనాటి వీరుడు, వడ్డెర ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కష్టానికి మారుపేరు వడ్డెర సోదరులని, వారికి అన్ని విధాల సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, సబ్బండ వర్గాల అభ్యున్నతికి ఎల్లవేళల కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీలం మధును నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, అలకుంట కృష్ణ, వెంకటేష్, సూర సతీష్, రమేష్, కుంచం కుమార్, శువరాజు, నరేష్, వైకుంఠం, అంజీ, సైదులు, వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నీలం మధు

ప్రపంచ దేశాలకు దిశా నిర్దేశం చేసే సత్తా భారతదేశానికి ఉంది



పాపన్నపేటలో ఆర్ఎస్ఎస్ పద సంచాలన్

పాపన్నపేట/రామాయంపేట/నారాయణఖేడ్/కోహీర్, అక్టోబరు 6: ప్రపంచ దేశాలకు దిశా నిర్దేశం చేసే సత్తా భారతదేశానికి ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మెదక్ విభాగ్ ప్రచారక్ ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. విజయదశమి ఉత్సవం, ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మెదక్, సంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం భారీ ఎత్తున పదసంచాలన్ నిర్వహించారు. మెదక్ జిల్లాలోని పాపన్నపేట, టేక్మాల్ మండలాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాపన్నపేట మండలకేంద్రంలో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నెహ్రూ విగ్రహం వద్ద వక్త బండి వెంకటేశ్వర్లు ప్రసంగించారు. కార్యక్రమంలో కండ కార్యవాహ దుర్గేష్, తోట రవీందర్, కృష్ణ, సుంకరి సాయిలు, రెండు మండలాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా రామాయంపేటలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్‌లు ర్యాలీ నిర్వహించగా మహిళలు ప్రజలు పూలతో స్వాగతించారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బసత్యం నేతృత్వంలో సాగిన ఉత్సవాల్లో బీజేపీ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి పంజా విజయ్ కుమార్ ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మండలకేంద్రంలో, కోహీర్ మండలంలోని దిగ్వాల్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో పదసంచాలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖేడ్ పట్టణంలో రామాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా మంగల్‌పేట నుండి మాఫంక్షన్‌హాల్ వరకు పదసంచాలన్ ర్యాలీ కొనసాగింది. సంగారెడ్డి జిల్లా సహకార్యవాహ కొప్పుల మహేందర్, ముఖ్యఅతిథిగా డాక్టర్ వినయ్‌కుమార్ పాల్గొని ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల గురించి వివరించారు. కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్‌లో ఆత్మీయ హిందూ సమ్మేళనంతో పాటు గ్రామంలో భారీ ఎత్తున కవాతు నిర్వహించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కౌడిపల్లి, అక్టోబరు 6: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకున్నది. మృతుడి కుటుంబీకుల వివరాల ప్రకారం.. మెదక్ మండలంలోని పాతురు గ్రామానికి చెందిన ఆకుల రాజు (48) శనివారం తన ద్విచక్ర వాహనంపై మల్లంపేట్ నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో కౌడిపల్లిలోని ఇండియన్ పెట్రోల్ బంకు సమీపంలో చేరుకోగానే ఎదురుగా అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో రాజుకు తీవ్రగాయాలు కావడంతో నర్సాపూర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి సంగారెడ్డి ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతుడి భార్య విమల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రంజిత్ రెడ్డి కేసు దర్యాప్తు చేపట్టారు.

జహీరాబాద్‌లో గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

జహీరాబాద్, అక్టోబరు 6: జహీరాబాద్ పట్టణ పరిధిలో ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు రెండు లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. రూరల్ ఎస్ఐ.ప్రసాదరావు తెలిపిన వివరాల ప్రకారం.. రంజోల్ గ్రామంలోని చక్రివాగువద్ద సుమారు 35 సంవత్సరాల వయస్సును కలిగిన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసునమోదు చేసుకున్నట్టు తెలిపారు. ఎవరైనా తెలిసినవారుంటూ జహీరాబాద్ రూరల్ పోలీసులను సంప్రదించాలని కోరారు. అదేవిధంగా జహీరాబాద్ పట్టణంలోని బస్టాండ్‌లో ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించిందని పట్టణ ఎస్ఐ. కాశీనాథ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. బస్టాండ్‌లో హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు నిలిపేస్థలంలో సుమారు 35 ఏళ్ల వయస్సును కలిగి ఉన్న మృతదేహం లభించిందన్నారు.మృతుడి కుడిచేతిపై ఆంగ్లంలో మంగలాస్ అని రాసి ఉండగా, ఎర్రని షర్టు, బ్లూ కలర్‌కలిగిన ప్యాంటు ధరించి ఉన్నట్టు తెలిపారు.. ఆర్టీసీ కంట్రోలర్ ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసునమోదు చేసుకున్నామన్నారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే జహీరాబాద్ పట్టణ పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

రెడ్డిసంఘం స్లాబ్ నిర్మాణానికి రూ.6లక్షల విరాళం

గుమ్మడిదల అక్టోబరు 6 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సంఘం భవనం స్లాబ్ నిర్మాణానికి సంబంధించిన రెడ్డి మిక్స్ మెటీరియల్ కు గుమ్మడిదల గ్రామ మాజీసర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి కుమారులు సీజీఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ట్రస్టు వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి రూ.6 లక్షల విలువైన చెక్కును ఆదివారం రెడ్డి సంఘం అధ్యక్షుడు జగ్గా రెడ్డి, బాల్‌రెడ్డికి అందజేశారు.

బతుకమ్మ చీరలు ఇవ్వలేని దుస్థితి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, అక్టోబరు 6: గత ప్రభుత్వంలో అమలవుతున్న పథకాలనే కొనసాగించే పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు.. ఇక వారి హామీలు నెరవేర్చడం అయ్యే పనేనా అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు. ఆదివారం నర్సాపూర్‌లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ ఏడాది మహిళలకు బతుకమ్మ చీరలు ఇచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కనీసం ఆ చీరలు కూడా ఇవ్వకపోగా మొండిచేయి చూపారని ఎద్దేవా చేశారు. కనీసం బతుకమ్మ ఆడుకోవడానికి ఏర్పాట్లు కూడా చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. సమావేశంలో మున్సిపల్‌వైస్ చైర్మన్ నయీమొద్దీన్, మాజీ జడ్పీ కోఆప్షన్ మన్సూర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

మెదక్ అర్బన్, అక్టోబరు 6 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అండర్ 17 బాలికల విభాగంలో జరుగుతున్న పోటీలకు ఉమ్మడి పది జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉమ్మడి పది జిల్లాల కోచ్ మేనేజరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్



సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో అన్నపూర్ణాదేవిగా..



గుమ్మడిదల: బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో అన్నపూర్ణ అలంకారం



వట్‌పల్లి : దేవునూర్‌లో లలితాదేవిగా అమ్మవారు



మనూరు: బోరంచలో లలితా త్రిపురసుందరి దేవిగా పూజలు అందుకుంటున్న నల్లపోచమ్మ



మనూరు: బోరంచలో లలితా త్రిపురసుందరి దేవిగా పూజలు అందుకుంటున్న నల్లపోచమ్మ



జహీరాబాద్: సిద్దేశ్వరాలయం వద్ద బాలాత్రిపుర సుందరిదేవిగా దర్శనం



ఝరాసంగం: శ్రీకేతకీ సంగమేశ్వరాలయంలో బాలాత్రిపుర సుందరిగా అమ్మవారికి పూజలు



ఏడుపాయలలో భక్తుల పూజలు, కూష్మాండదేవిగా వనదుర్గామాత

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలు వివిధ అలంకారాల్లో భక్తుల పూజలందుకున్నాయి. ఆదివారం అమ్మవారిని అన్నపూర్ణగా, లలితాదేవిగా,బాలాత్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు.

\- న్యూస్ నెట్‌వర్క్, అక్టోబరు 6

ప్రాణం తీసిన నగల తాకట్టు

● దంపతుల మధ్య గొడవ .. భర్త ఆత్మహత్య


శ్రీశైలం మృతదేహం

తూప్రాన్, అక్టోబరు 6: భార్య నగలు కుదువ పెట్టడంతో దంపతుల మధ్య గొడవ జరగగా.. మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. తూప్రాన్ ఎస్ఐ శివానందం కథనం ప్రకారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన పూదూరి శ్రీశైలం యాదవ్(45) టైల్స్ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో ఇల్లు కొనుగోలు చేసి ఏడాదిగా భార్య పిల్లలతో నివాసముంటున్నాడు. బతుకమ్మ, దసరా పండుగకు దుస్తులు కొనుగోలు చేసేందుకు శ్రీశైలం భార్య బాలమణి నగలు కుదువ పెట్టాడు. ఈ విషయమై దంపతుల మధ్య గొడవ చోటుచేసుకోగా మనస్తాపానికి గురైన శ్రీశైలం శనివారం అర్ధరాత్రి ఇంట్లో ఉరివేసుకున్నాడు. మరో గదిలో పడుకున్న భార్య బయటకు వచ్చేందుకు ప్రయత్నించగా గడియ పెట్టి ఉండటం, పిలిచినప్పటికీ భర్త పలకకపోవడంతో పక్కింటోళ్లకు ఫోన్ చేసింది. వారు వచ్చి కిటికీలో నుంచి చూడగా శ్రీశైలం ఉరివేసుకుని కనిపించాడు. తలుపులు పగులగొట్టి అతడిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుటుంబ పోషణ భారమై వ్యక్తి ఆత్మహత్య


కుమార్ (ఫైల్)

నిజాంపేట, అక్టోబరు 6 : కుటుంబ పోషణ భారమై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలంలో చోటుచేసుకుంది. మృతుడి భార్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన మిరుదొడ్డి కుమార్ (41) కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కుటుంబాన్ని పోషించలేకపోతున్నానని మనోవేదన గురై శనివారం రాత్రి గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

పార్శ్వనాథుడి విగ్రహాల సందర్శన


టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌లో పార్శనాథుడి విగ్రహాన్ని పరిశీలిస్తున్న జైనులు

టేక్మాల్, అక్టోబరు 6: ఇటీవల అపహరణకు గురైన పార్శనాథుని విగ్రహాన్ని ఢిల్లీ, హైదరాబాద్‌కు చెందిన జైన మత పెద్దలు ఆదివారం పరిశీలించారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలో దేవతల గుట్టపైన ఉన్న పురాతన జైన మత 23వ తీర్థంకరుడు పార్శనాథుడి విగ్రహాన్ని రెండునెలల కిందట దొంగిలించారు. అల్లాదుర్గం సీఐ రేణుక, టేక్మాల్ పోలీసుల సహకారంతో దొంగలించిన విగ్రహాన్ని తిరిగి తెప్పించారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్, ఢిల్లీకి చెందిన జైన మత పెద్దలు మనోజ్ జైన్, ఆశిస్ జైన్ కుటుంబ సమేతంగా రాగా... వారితోపాటు జోగిపేటకు చెందిన వర్ధమాన్ జైన్, కృష్ణ ప్రసాద్ జైన్, జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జోగినాథ్‌తో కలిసి టేక్మాల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న జైన విగ్రహాన్ని పరిశీలించారు. వేల్పుగొండలో విగ్రహం దొంగలించిన స్థలాన్ని, అక్కడే ఉన్న రామమందిరం ఆలయం కొండపై భారీ ఏకశిలపై చెక్కిన పార్శనాథుడి విగ్రహాన్ని పరిశీలించారు. అంతకుముందు రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని గ్రామస్థులతో కలిసి సందర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, బీజేపీ మండలాధ్యక్షుడు నవీన్‌గుప్తా, సుధాకర్‌రెడ్డి, రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు జశ్వంత్‌రాథోడ్



సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 6 : అమీన్‌పూర్ మండలం బృందావన్ టీచర్స్ కాలనీకి చెందిన బానోతు జశ్వంత్ రాథోడ్ జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు హాజరయ్యాడు. ఇటీవల జరిగిన సీఐఎస్‌సీఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హ్యాండ్‌బాల్ రీజినల్ మేనేజర్ ఆంటోనీరెడ్డి తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరక్‌పూర్‌లో ఈ నెల 5, 6 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో జశ్వంత్‌రాథోడ్ పాల్గొని రాణించారని తెలిపారు.

అదృశ్యమైన వృద్ధుడి మృతదేహం లభ్యం


నర్సయ్య (ఫైల్)

చేగుంట, అక్టోబరు 6: అదృశ్యమైన వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మక్కరాజిపేట్ గ్రామానికి చెందిన అంతు నర్సయ్య (69) గత నెల 14 న ఉదయం ఇంటి నుంచి పశువులను తీసుకుని పొలం వద్దకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో 16న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, శనివారం రాత్రి మక్కరాజిపేట్ గ్రామ శివారులోని లింగకుంట చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహం నర్సయ్యదిగా గుర్తించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.

సీఈవోను తొలగించాలని ఫిర్యాదు

● డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ రామచంద్రం


మాట్లాడుతూన్న రామచంద్రం

చిన్నకోడూరు, అక్టోబరు 6 : అల్లీపూర్ పీఏసీఎస్ సీఈవోను తొలగించాలని గత నెలలో డీసీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ నముండ్ల రామచంద్రం తెలిపారు. చిన్నకోడూరులో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సొసైటీలో జరిగిన అక్రమాలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి సీఈవోకు రికవరీ నోటీసులు ఇచ్చారన్నారు. డబ్బులను పూర్తిస్థాయిలో రికవరీ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై ఇటీవల అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించి ఆ పత్రాన్ని జిల్లా సహకార సంఘం కార్యాలయంలో అందించినట్లు తెలిపారు. సొసైటీలో జరిగిన అక్రమాలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు హరిబాబు, కొట్టాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటమే ధ్యేయం

● ఉమ్మడి జిల్లా ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవహ నాగభూషణం



నర్సాపూర్, అక్టోబరు 6: దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటమే ఆర్ఎస్ఎస్ ధ్యేయమని ఉమ్మడి జిల్లా కార్యవహ నాగభూషణం పేర్కొన్నారు. ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురవీధులలో మార్చ్‌ఫాస్టు చేసి స్థానిక జూనియర్ కాలేజీ మైదానంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు ప్రముఖ వైద్యురాలు డాక్టర్ వీణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలతో నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటుందన్నారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ దేశంపై ప్రేమతో క్రమశిక్షణతో మెలిగినప్పుడే జీవితం బాగుంటుందన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా కార్యవహ ఓంకార్, ప్రతినిధులు సిద్దుల నాగరాజు, అశోక్, సాయి, కిరణ్, బసప్ప, రమేష్, మాజీ ఎంపీపీ రమణారావు, కౌన్సిలర్లు రాజేందర్, బుచ్చేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని.. యువకుడి దుర్మరణం

రామాయంపేట, అక్టోబరు 6 : గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన రామాయంపేట మండల పరిధి అక్కన్నపేట శివారులో ఆదివారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన ముత్యపు వెంకటి(35) పని నిమిత్తం రామాయంపేటకు వచ్చి ఆదివారం రాత్రి తన బైకుపై తిరిగి వెళ్తున్నాడు. గ్రామ శివారులోకి రాగానే అతడి బైకును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గోవా రైలుకు పచ్చజెండా

సికింద్రాబాద్ నుంచి ప్రారంభించిన.. కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి


వాస్కో డ గామా రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్/హైదరాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి గోవాకు నేరుగా రైలు సర్వీసు అందుబాటులోకి రావడం తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వాస్కో డ గామా బై వీక్లీ రైలును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్ నుంచి గోవాకు నేరుగా రైలు సర్వీసు లేదన్నారు. గతంలో గోవాకు వెళ్లాలంటే పలు స్టేషన్లలో రైళ్లు మారాల్సి వచ్చేదని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి నేరుగా గోవా వెళ్లే కొత్త రైలు కర్ణాటక వాసులకూ ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. చర్లపల్లి స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లనూ ఆధునీకరిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మెట్రో కారిడార్ 4, 9ను మార్చాలని బీజేపీ నేతల వినతి

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశకు సంబంధించిన కారిడార్ 4, 9లో మార్పులు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. తాము ప్రతిపాదించిన రూట్‌లో ఈ కారిడార్లు ఏర్పాటు చేస్తే 35 కి.మీ. మేర దూరం తగ్గుతుందని, తద్వారా ప్రాజక్టు ఖర్చు కూడా తగ్గుతుందని చెప్పారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. "మెట్రో అధికారులు విడుదల చేసిన రూట్‌మ్యాప్ ప్రకారం కారిడార్ 4 నాగోల్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కి.మీ. ఉంటుంది. కారిడార్ 9శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40కి.మీ. ఉంటుంది. అంటే మొత్తం 76కి.మీ. మెట్రో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీని బదులు నాగోల్-ఎల్బీనగర్-మందమల్లమ్మ-బాలాపూర్ చౌరస్తా-శివాజీ చౌక్-ఆర్‌సీఐ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-మహేశ్వరం గేట్-కందుకూరు ఫోర్త్ సిటీ వరకు మెట్రో లైను ఏర్పాటు చేస్తే 41 కి.మీ.తో పూర్తి చేయవచ్చు" అని శ్రీరాములు యాదవ్ వివరించారు. ఈ రూట్‌మ్యాప్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని.. ఆయన సూచన మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మెట్రో ఎండీకి అందజేస్తామని శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. కాగా, బంజారాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ సీతారాంనాయక్ డిమాండ్ చేశారు.

తెలంగాణ నుంచి మరిన్ని కథలు రావాలి


- ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్
- కథ-2023 సంకలనం ఆవిష్కరణ
- కథ కాల స్థితిగతులను రికార్డు చేస్తుంది: ప్రముఖ కవి శివారెడ్డి
- అమెరికా తరువాత తెలుగులోనే కథా సంకలనాల సిరీస్: వాసిరెడ్డి



కథ-2023 సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, చిత్రంలో ప్రముఖ కవి కే శివారెడ్డి తదితరులు

ఖమ్మం సాంస్కృతికం, అక్టోబరు 6: తెలంగాణ ప్రాంతం నుంచి మరింత విరివిగా కథా సాహిత్యం రావాల్సి ఉందని 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ ఆకాంక్షించారు. వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్ సంపాదకత్వంలో వెలువడిన కథ-2023 సంకలనాన్ని ఆయన ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ సమావేశ మందిరంలో ప్రముఖ కవి కె.శివారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కవి, విద్యావేత్త రవి మారుత్ అధ్యక్షతన జరిగిన సభలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుంచి మంచి కథకులు, కథలు వస్తున్నా ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆ సంఖ్య కొంత తక్కువగానే ఉందన్నారు. సంకలనాల ప్రచురణకర్తలు ప్రాంతాల సమతుల్యాన్ని పాటిస్తే మంచిదన్నారు. సమాజంలో వస్తున్న అనేక మార్పులను కథకులు తమ వస్తువులుగా ఎంచుకుంటుండటంతో కథ భవిష్యత్ తరాలకు చరిత్ర అవుతుందన్నారు. కథా సంకలనాల్లో ప్రాంతీయ సమతుల్యం లేకపోతే ఈ ప్రాంతంలో మంచి కథకులు, కథలు లేవన్న అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. 1910ల్లోనే తెలంగాణ ప్రాంతం నుంచి కథలు వచ్చాయని, 1917 వరకు విస్తృతి పెరిగి వందల కథలు వచ్చాయన్నారు. కథా సంకలనం సిరీస్‌ను గత 34 ఏళ్లుగా నిరాటంకంగా నిర్వహిస్తుండటం సాధారణ విషయం కాదన్నారు. కథ కాల స్థితి గతులను రికార్డు చేస్తుందని కే శివారెడ్డి అన్నారు. ప్రపంచంలో ఏ మార్పులు సంభవిస్తున్నాయో కథకులు తమ కథల్లో రికార్డు చేస్తున్నారని చెప్పారు. వాసిరెడ్డి నవీన్ మాట్లాడుతూ 'షార్ట్ స్టోరీస్' పేరుతో అమెరికాలో 1915లో మొదలైన సిరీస్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. అమెరికా తరువాత తెలుగులోనే కథా సంకలనాల సిరీస్ వస్తోందన్నారు. పాపినేని శివశంకర్ మాట్లాడుతూ కథల ఎంపికలో తాము ప్రాంత, వర్గ, కుల భేదాలు చూడబోమన్నారు. ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. ఈ కథలను ప్రముఖ విశ్లేషకురాలు పీ జ్యోతి పరిచయం చేశారు.

పిడుగుపాటుకు ఇద్దరి మృతి

హనుమకొండ జిల్లాలోని ఓ పత్తి చేనులో దుర్ఘటన .. ఇంటర్ విద్యార్థిని, యువ రైతు మరణం


రాజుయాదవ్


శ్రావణి (ఫైల్)

ఐనవోలు/నెల్లికుదురు/హైదరాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం మధ్యాహ్నం వర్షం కురువగా.. పిడుగుపాటు వల్ల హనుమకొండ జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థిని సహా ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు గాయపడ్డారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం వెంకటాపురానికి చెందిన కుకట్ల రాజుయాదవ్ (25) దౌతుబాజి శ్రావణి(17), కుకట్ల కోమల(రాజుయాదవ్ తల్లి) సహా ఏడుగురు కలిసి గ్రామ శివారులోని పత్తి చేనులో పత్తి ఏరుతున్నారు. అయితే, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భారీ వర్షం పడడంతో అందరూ సమీపంలోని ఓ రేకుల షెడ్డు కిందకి వెళ్లారు. పది నిమిషాల వ్యవధిలో ఆ షెడ్డుపై పిడుగుపడగా అంతా స్పృహ కోల్పోయారు. కాసేపటికి తేరుకున్న కొందరు ఇతరులను లేపేందుకు ప్రయత్నించగా రాజుయాదవ్, శ్రావణి ప్రాణాలు కోల్పోయారు. రాజుయాదవ్ తల్లి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. శ్రావణి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతుంది. యువ రైతు అయిన రాజు అవివాహితుడు. ఇక, మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నర్సింహులగూడెంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే క్యాంపు కార్యాలయంలో ఇంజనీర్‌గా పని చేస్తున్న ఆర్.సింగారం సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా పిడుగుపాటుకు గురై తీవ్రంగా గాయపడ్డాడు. సింగారం స్వస్థలం తమిళనాడులోని వెల్లూరు.. మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సింగారం పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది.

నేడు, రేపు వర్షాలు..

రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా మోస్తారు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్, మెదక్, కామారెడ్డి, సిద్దిపేట, జనగాం, హనుమకొండ, ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, జనగాం, వరంగల్, యాదాద్రి జిల్లాలకు సోమవారం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా, ఆదివారం జనగామలో 3 సెంటీమీటర్ల వర్షపాతం కురవగా, భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెంలో అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.